# వార్షిక పరీక్ష ఏప్రిల్ 2011

***Set - II***

తరగతి: 8 — విషయం: తెలుగు(ద్వితీయ భాష)

మాధ్యమం : తెలుగు — సమయం: గం. 02.30 ని.

=========================================

**రాతపరీక్ష - 80 మార్కులు**

**I. ధారాళంగా చదవడం - అర్థం చేసుకొని వ్యక్తపరచడం - 30 మార్కులు**

**అ కిందిపేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి. - 4మార్కులు**

వేరుకు పట్టే పురుగువల్ల ఎంత గొప్ప చెట్టయినా నశిస్తుంది. చీడ పురుగువల్ల కూడా ఎంత చెట్టయినా తన అందాన్నీ, అభివృద్ధినీ పోగొట్టుకొని నశిస్తుంది. అలాగే చెడ్డ బుద్ధిగలవాడు దగ్గర చేరి మంచివారిని పాడు చేస్తాడు.

1. వేరుకు పురుగు పడితే ఏమవుతుంది?
2. చీడపురుగు వల్ల కలిగే నష్టం ఏమిటి?
3. చెడ్డ వాళ్లు ఏం చేస్తారు?
4. చీడపురుగు, చెడ్డవాడికి గల పోలిక ఏమిటి?

**ఆ. కింది పేరా చదవండి. - 4 మార్కులు**

మానవులు స్వతంత్రంగా స్వేచ్ఛగా జీవించాలని భావిస్తారు. అట్లే జంతువులు, పక్షులు కూడా స్వేచ్ఛగా, సుఖంగా జీవించాలని కోరుకుంటాయి. తామేకాదు, తమ సంతానం కూడా హాయిగా జీవించాలనుకుంటాయి. ప్రేమతత్వం వాటిలో మూర్తీభవించి ఉంది. అవి ఎంతోప్రేమతో తమ సంతానానికి పాలిస్తాయి. వాటిని కాపాడతాయి. తమ సహజీవుల మరణానికి రోదిస్తాయి. ఈ విధంగా జంతువులు, పక్షులు, మానవుల జీవన విధానాలకు దర్పణం పడతాయి.

**పై పేరా ఆధారంగా కింది వాక్యాలలో తప్పొప్పులు గుర్తించండి.**

1. మానవులు స్వతంత్రంగా స్వేచ్ఛగా జీవించాలని కోరుకుంటారు ( )
2. పక్షులు, జంతువులు స్వేచ్ఛగా జీవించాలని కోరుకోవు ( )
3. మనుషులు, జంతువులు, పక్షులలో ప్రేమతత్వం మూర్తీభవించి ఉంది ( )
4. పక్షులు, జంతువులు మనుషులవలె తోటివారి మరణానికి బాధపడ్తాయి ( )

ఇ. కింది వాక్యాలను చదవండి. నామవాచకాలకు బదులుగా వాడిన సర్వనామాలను గుర్తించండి. అవి వేటి బదులగా వాడారో తెలపండి. - 2మార్కులు

ఉదా॥ విశాఖపట్టణం అందమైన నగరం. అది సముద్రం ఒడ్డున ఉన్నది.

సర్వనామం: అది దీనిని విశాఖపట్టణం అనే నామవాచకానికి బదులుగా వాడారు.

1. శీను మంచి ఆటగాడు. ఆయన కబడ్డీ బాగా ఆడతాడు.
2. రజని, రమ స్నేహితులు. వారు రోజూ బడికి కలిసి వెళ్తారు.

ఈ. కింది విశేషణ పదాలు గుర్తించండి. వాటిని ఉపయోగించి వేరే వాక్యం రాయండి - 2మార్కులు

1. జామపండు తియ్యగా ఉన్నది.
2. మందారం పూలు ఎర్రగా ఉన్నాయి.

ఉ. కింది వాక్యాలు చదవండి. సమాపక, అసమాపక క్రియలను గుర్తించండి. - 2 మార్కులు

1. సబియ తోటకు వెళ్లి మామిడిపండ్లు తెచ్చింది.

సమాపక క్రియ ____________________ అసమాపక క్రియ ____________________

3. రహీం కొబ్బరి చెట్టు ఎక్కి కాయలు కోశాడు.

సమాపక క్రియ ____________________ అసమాపక క్రియ ____________________

ఊ. కింది వాక్యాలు చదవండి. ఇవి ఏ కాలానికి చెందినవి -4 మార్కులు

1. రోజా అన్నం తిన్నది ____________________
2. సుధ పుస్తకం చదువుతున్నది ____________________
3. గోపి రేపు పరీక్ష రాస్తాడు ____________________
4. సోమవారం నుండి సెలవులు మొదలవుతాయి ____________________

ఎ. కింది వాక్యాలలో కర్త, కర్మలను గుర్తించండి. - 2 మార్కులు

1. బాలాజీ పండ్లు తెచ్చాడు. కర్త ______________ కర్మ ______________
2. రేష్మ సరళకు డబ్బు ఇచ్చింది. కర్త ______________ కర్మ ______________

ఏ. కింది వాక్యాలు చదవండి. వాటి పేర్లు రాయండి. - 3 మార్కులు

1. రంగన్న పొలానికి వెళ్లాడా? ____________________

2. జంగు, రేపు తెలుగు పుస్తకం తీసుకురా ____________________

3. ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయరాదు ____________________

ఐ. కింది వాక్యాలు చదవండి. ఏది సామాన్య వాక్యం, ఏది సంశ్లిష్ట వాక్యమో తెలపండి. - 2 మార్కులు

1. సలీం దవాఖానాకు వెళ్లి డాక్టరుని కలిసాడు ____________________

2. అమల బొమ్మలు గీసింది. ____________________

ఒ. కింది వాక్యాలు చదవండి. గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి. - 1మార్కు

1. రాము హైదరాబాదులో చార్‌మినార్‌ను దర్శించాడు.

2. వేణుకు నెలకు ఐదు వేల వేతనం ఇస్తున్నారు.

ఓ. కింది పదాలలో గీత గీసిన పదాలకు వ్యతిరేక పదాలు రాయండి. - 2 మార్కులు

1. కుటుంబరావు మంచి కథకుడు. ____________________

2. ఏమి తెలియని వారిని అజ్ఞానులు అంటారు ____________________

3. ధర్మం సారమంతా దయలోనే ఉంది. ____________________

4. ఈశ్వరచంద్రుడు నిరాడంబరంగా జీవితం గడిపాడు. ____________________

ఔ. కింది పదాలను విడదీసి రాయండి - 2 మార్కులు

1. సీతమ్మ

2. ఎవరక్కడ?

3. నాకున్నది.

4. పాలిస్తాయి.

## II స్వీయరచన - 40 మార్కులు

1. కింది పద్యాలలో ఏదైనా ఒక పద్యం రాసి భావం రాయండి -10 మార్కులు

అ) బలవంతుడు ..............................................................
..........................................................................
..........................................................................
........................................................................ సుమతి

ఆ) తప్పులెన్నువారు ..................................................
..........................................................................
..........................................................................
........................................................................ వినుర వేమ

2. కింది ప్రశ్నలలో ఏవైనా '3' ప్రశ్నలకు రెండు పేరాలు లేదా 10 వాక్యాలలో జవాబులు రాయండి. - 30మార్కులు

అ) పావురాళ్లు చాలా గొప్పవి. ఎందుకు?

ఆ) సంతృప్తి కథను సొంత మాటల్లో రాయండి.

ఇ) అల్లూరి సీతారామరాజు గురించి రాయండి.

ఈ) నీ కిష్టమైన నాలుగు జంతువుల పేర్లు రాయండి. ఒక్కొక్క జంతువు గొప్పదనం తెలపండి.

## III సృజనాత్మక వ్యక్తీకరణ - 10మార్కులు

మీ పాఠశాల వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడానికి మొక్కలు పంపమని మీ జిల్లా అటవీ శాఖాధికారి గారికి లేఖ రాయండి.

****